
# తెలుసుకొనవె! యువతా...

వాడ్రేవు వీరలక్ష్మీదేవి



కథ

భానుగుడి మీంచి మలుపు తిరిగి సుభద్రా ఆర్కేడ్ దగ్గిరికి రాగానే రెండు కిలోమీటర్ల దూరాన ఉన్న హోర్డింగ్ కనిపించింది. ఎప్పటిలాగానే ఏడు అంతస్తుల బిల్డింగ్ పైన పెట్టిన హోర్డింగ్. ఎంతో బెంగ. ఎందుకంటె ఏం చెప్పాలి? చాలా కారణాలకి బెంగ.

మొదటిది అంత స్పష్టంగా ఆ ఎత్తున ఉన్న బొమ్మ ఇంత దూరానికి కూడా కనిపించినందుకు. దానికి కారణం ఈ కిలోమీటరు పొడవునా రెండు వేపు లా ఉండే వృక్షాలు మాయమయినందుకు.

అవి ఇప్పుడు లేవు. రోడ్డు మింగేసి ఏమీ ఎరగనట్టు ప్రవహించిపోతూ ఉంది నల్లగా. ఈ మూడు నెలల్లో ఇన్ని చెట్లు కొట్టేసేరా?

దగ్గరవుతూన్నకొద్దీ స్పష్టంగా కనిపిస్తోంది. 'మంచి పొగాకు అసలయిన రుచి అని ఉండే వాక్యం మాయమయింది, హోర్డింగ్ మీద. కానీ అదే బర్కిలీ యువకుల, తేటముఖాల, చిరునవ్వుల ధూమాల ప్రకటన. 'గెలుపుయొక్క రుచి-అసలయిన రుచి' అనే కొత్త 'కాప్షన్'తో. కెరీరిస్టు యువకులు సిగరెట్లు కాల్చరు గెలుపుకోసం. కానీ ప్రకటనలకు మోడల్స్‌గా నిలబడతారు; పక్కన మిసమిసలాడే అమ్మాయిలతో. అక్కడే ఉంది రహస్యం అంతా.

అదే... ఆ వీధిలోకే తిరగాలి తిరిగితే ఏముంది...?! కానుగుచెట్ల తెల్లని పూలమీంచి వీచే చిత్రమయిన మత్తుగాలి ప్రమీలా ఎన్‌క్లేవ్ దాటాలి. దాటితే పళ్లదుకాణాలు, కాదు తటాకాలు.

పైకి తలెత్తి చూస్తే చెట్లనిండా తాజా పూలు. పుసుపురంగు తురాయిపూలు. చెట్ల కింద కూడా ఒత్తుగా రాలేయి. పూల తివాసీలు కానీ రాలిన పూలన్నీ వడిలిపోయాయి. అవీ ఇవీ కూడా పక్కపక్కనే. ఇదంతా జీవితం తాలూకు అందీ అందకపోవడం కాదా?

ప్రమోద్ ఇంట్లో ఉంటాడా? ఉండకపోయినా ఆమె దగ్గర ఇంటి డూప్లికేట్ ఉంది. ప్రమోద్‌కే డూప్లికేట్ లేదు ఆమె మనసుకు సంబంధించినంతవరకూ. ఉండదు కూడా.

మూడు నెలలయింది ఆమె ఇల్లు వదిలి.

బర్కిలీ ప్రకటన మూడు నెలల్లో మార్చేడు. గెలుపుయొక్క రుచి ఎవరిది? ఆమెదా? ప్రమోద్‌దా?

నిజమయిన ఇష్టానికి గెలుపు, ఓటములు ఉంటాయా? అసలు వాటి ప్రమేయం వచ్చిందంటే ఇష్టం తగ్గిపోతున్నట్టే కదూ.

కార్తీక మాసపు గాలుల స్పర్శ. ఆమెకే కాదు. పున్నాగచెట్టుకి కూడా. గుమ్మంముందు నిన్న రాత్రి పూసి రాలిన పూలు. ఈ రాత్రి తిరిగి పుయ్యడానికి తిరిగి సిద్ధమవుతున్న మొగ్గల గుత్తులు. ఈ చెట్లకి విసుగు లేదా?

రిక్షా దిగింది సమీర. పాత్ మీద రాలి ఉన్న రెండు పువ్వులు ఏరింది. ఆ పైన పెద్ద సూట్‌కేస్‌ను, బేగ్‌ను ఆటోలోంచి దింపుకుని నెమ్మదిగా అడుగులు వేస్తూ, ఉదయపు చల్లదనాన్ని అనుభవిస్తూ- ఒక పెద్ద విరామం తర్వాత తిరిగి మళ్లీ మొదలుపెడుతోన్న ఆట. జారినట్టు పైకి కనిపిస్తోన్న గెలిచిన ఆనందాన్నిచ్చిన ఆట. ఆ భావం మనసులోకి రాగానే సమీర తేలిగ్గా మారి తూలికలాగ అయింది. గేట్ తీసి లోపల అడుగు పెట్టేసరికి తలుపుకి తాళం, ఆమె ఊహించినట్టే.

సామాను పూల కుండీల పక్కన పెట్టి మెట్ల మీద జారబడి కూచుని స్థిమితంగా కాళ్లు జాపుకుంది-

మెట్లపై ఇటూ, అటూ తను వెళ్లేముందు పెట్టిన తెల్లని పెయింట్ ముగ్గు. కొద్దిగా కూడా మాయలేదు. వాటి మీద వాలిన పారిజాతపూలు ఆ తెలుపు ముందు వెలవెలపోతున్నాయి. ముగ్గులుగా వేసినవీ పారిజాతపూలే. వాడని పూలు.

కవి వాడిన పూలే వికసించెనే అన్నాడు... గానీ వాడని పూలకి ఇక వికాసమేమిటి-?.... మొనాటనస్...

ప్రమోద్‌తో జీవితంలో మొనాటనీ లేదు.

ఎప్పుడూ గొడవలు, దెబ్బలాటలు, అపోహలు, అపార్థాలు. వీటి మధ్య చిన్న, చిన్న, సంతోషపు, ఆనందపు విరామాలు.

కానీ ఆ ఆనందం చిన్నదా? ఎంత తీవ్రమో? ఎంత గాఢమో? ఎలా చెప్పడం?

మూడు నెలల కోపతాపాల తర్వాత తిరిగి వచ్చి ఏమీ ఎరగనట్లున్న పున్నాగపూలని ఏరుకుని, మెట్ల మీద తీరుబడిగా కూర్చుని.. ఏమో సమీరానే అడగాలి. ఏం చెప్తుందో ఆమె-? నేను వాళ్ల ఇంటి పచ్చ కనకాంబరం పూలమొక్కని. వినడానికి సిద్ధపడ్డాను. ఆమె మొదలుపెట్టింది.

***

"డిసెంబర్ నెల అంటే వంటిని సున్నితం చేసే నెల అని. శరీరం సెన్సిటివ్‌గా ఉంటుంది. తొందరగా చీకటి పడే సాయంత్రాలు. విశాలమైన రోడ్లను, చౌరస్తాలను కూడా చలితో భయపెట్టే సాయంత్రాలు అవి.

అలాంటి చలి రోజుల్లోనే ప్రమోద్ పరిచయమయ్యాడు.

ఒక సెమినార్‌లో నేను రాసిన పేపర్ చదివేక వచ్చి పరిచయం చేసుకున్నాడు.

"మీ ఉచ్చారణ, చదివేటప్పుడు కనిపెంచిన గ్రేస్ నాకు చాలా బాగా నచ్చాయి" అని.

అదేమిటి-? పేపర్లోని సబ్జెక్ట్ మాటేమిటి-? అన్నాను.

"ఫ్రాంక్‌గా చెప్పనా? విషయం అసలు వినలేదు నేను. దృష్టి దాని మీదకు వెళ్లనేలేదు."

చిన్నకోపం, మొహమాటంతో మరో మాటకు అవకాశం ఇవ్వకుండా బయటకు వచ్చేసాను.

కానీ ఓ వారం రోజులు ఆ మాటలు వెంటపడి వేధించాయి, నేను ఎంత నిర్లక్ష్యం చేద్దామనుకున్నా.

తర్వాత మర్చిపోగలిగేను.

కానీ మరో నెల తర్వాత తను మళ్లీ కలిసేడు. 'ఆనంద్' సినిమా హాల్ బయట. నేను అప్పటికి "ఆ సినిమా" మూడోసారి. 'ఐతే' సినిమా.

తనే పలకరించాడు. 'సినిమాకు వచ్చారా?' అని అడగకుండా తను మాత్రం 'సినిమాకి కాదని' చెప్పా.

ఓ స్నేహితుడి కోసం వచ్చాడట. సినిమాల ఆసక్తి లేదట.


అలా, అలా తన చిత్రమైన స్వభావంతో నన్ను ఆకర్షించాడు.

ఎలా దగ్గరయ్యానో నాకే తెలీదు. కానీ ఎప్పుడూ తనని చూడాలనీ, తన మాటలు వినాలని మనసు విపరీతంగా కోరేది. అలా కోరేలా తనే ఏదో మాయ చేసేడని నా అనుమానం.

అంతే తప్ప తనకి నా మీద ఇష్టమూ, ప్రేమా ఉన్నాయా, లేదా, అని ఆరోజు ప్రశ్నించుకోలేదు నేను.

కానీ తర్వాతి కాలంలో మేం ఇద్దరం కలిసి జీవించడం మొదలుపెట్టేసరికి ఇదో పెనుభూతమయింది నాకు.

తనకి నా మీద పెద్దగా ఆసక్తి లేదని, నేనే ఇలా పడి చచ్చిపోతున్నానని ప్రతి సంఘటనా రుజువు చేస్తూ వచ్చేయి. చూడు "ఓ సంఘటన చెప్తాను. నువ్వే దాన్నిబట్టి అర్థం చేసుకో" అంది.



వీళ్లు ఇద్దరూ ఈ ఇంటికి వచ్చి కాపురం మొదలుపెట్టేటప్పుడు నన్నూ వాళ్లతో పాటు తెచ్చారు. అప్పటి నుంచి వాళ్ల కథలు వింటూ వాళ్లని గమనిస్తూ ఉన్నాను.

"సరే వింటాను. అందుకే కదా ఉన్నది" -అనుకున్నాను.

"పది మందిలో ఉన్నా అందరూ నన్నే పట్టించుకునే ప్రత్యేకత నాలో ఉందని చిన్నప్పటినుంచీ అందరూ బుజువుచేస్తూ వచ్చారు. కానీ ప్రమోద్ నన్ను ఎప్పుడూ పెద్దగా పట్టించుకోలేదు.

"ఇంతేనా?" అన్నట్టు చూసాను.

అసలు నాతో మాట్లాడడం మీదే పెద్ద ఆసక్తి లేదు. నేను టెలిఫోన్‌లో అయిదు నిమిషాలు దాటి మాట్లాడితే ఇక ఉంటానని ఆపేసేవాడు. అలా నేను ఎన్నోసార్లు నిరాశపడ్డాను.

"కారణం అడగలేదా?" అన్నాను.

"ఏదో చెప్తాడు. కానీ నమ్మబుద్ధి కాదు" అంది.

"సరే ఓ సంఘటన అన్నావుగా చెప్పు" -అన్నా.

ఆ శీతాకాలపు సాయంత్రం నేను రైలు దిగాను, పగలంతా ప్రయాణం చేసి ఇంత చలి ఉంటుందని తెలీక జాగ్రత్త తీసుకోలేదు. చెవుల మీంచి చున్నీ కప్పుకుని బేగ్ తీసుకుని రైలు దిగి ప్లాట్‌ఫాం మీద కళ్లతో వెతు కుతూ నిలబడ్డాను. అలా గంట, రెండు గంటలు గడిచాయి. తను రాలేదు. వచ్చి వాళ్ల ఇంటికి తీసికెళ్తానన్నాడు. ఏమయ్యేడో తెలీదు. నేను మాత్రం నన్ను వచ్చి వెతుక్కుంటాడని ఇంకెక్కడికీ

"పదిమందిలో ఉన్నా అందరూ నన్నే పట్టించుకునే ప్రత్యేకత నాలో ఉందని చిన్నప్పటినుంచీ అందరూ బుజువుచేస్తూ వచ్చారు. కానీ ప్రమోద్ నన్ను ఎప్పుడూ పెద్దగా పట్టించుకోలేదు.
"ఇంతేనా?" అన్నట్టు చూసాను.
అసలు నాతో మాట్లాడడం మీదే పెద్ద ఆసక్తి లేదు. నేను టెలిఫోన్‌లో అయిదు నిమిషాలు దాటి మాట్లాడితే ఇక ఉంటానని ఆపేసేవాడు. అలా నేను ఎన్నోసార్లు నిరాశపడ్డాను.
"కారణం అడగలేదా?" అన్నాను.
"ఏదో చెప్తాడు. కానీ నమ్మబుద్ధి కాదు" అంది.

వెళ్లకుండా అక్కడే ఎదురుచూస్తూ ఉండిపోయాను. అప్పటికి ఈ సెల్‌ఫోన్ల సౌకర్యం లేదు అంతగా.

చివరికి పది అవుతూ ఉండగా వచ్చాడు, వెతుక్కుంటూ.

నాకు ఏడుపొక్కటే తక్కువ.

"సారీ! నువు వస్తానన్నది రేపు కదా"! అని నవ్వుతున్నాడు.

ఇది నవ్వే సందర్భమా-? చలికి గడ్డ కట్టుకుపోయి ఉన్నాను; కోపంతో కూడా.

ప్రేమించే మనిషికి ప్రతి చిన్న విషయమూ గుర్తు ఉండొద్దూ-?!

అసలు మర్చిపోవడమనేది ఉంటుందా? అదే నేనయితే ఆరు గంటలకి రైలు వస్తుందంటే సాయంత్రం అయిదు గంటల నుంచీ అక్కడే ఉంటానుకదా! తనకీ ఆ ఉద్వేగం ఉండొద్దూ?

ఇలా మొదట్లోనే తెలిసింది తనేమిటో! ఇక ఆ తర్వాత ప్రతిసారీ ఇంతే.

ఉద్యోగం, స్నేహితులు, పార్టీలు అన్నీ అయ్యేకే నేను.

నాకు అలా కాదు. నాకు మొదటి ప్రాధాన్యత తనే. నాకూ అవన్నీ ఉన్నాయి. అయినాసరే.

నేనెలా తనని కోరుతున్నానో తనూ నన్ను అలా కోరుకోవద్దా? నా కర్థమయిందేమిటంటే తనకి నా మీద ఆ ప్రేమ, అంత ప్రేమ లేదని" -అని సరిగ్గా మూడు నెలల క్రితం చెప్పింది సమీర.

మూడు నెలల క్రితం ఇంట్లోంచి వెళ్లిపోయింది. వెళ్లిపోయే ముందు ఇవన్నీ చెప్పింది నాకు. "ఇక ఈ డిజప్పాయింట్స్ నా వల్ల కాదు. అందుకే వెళ్లిపోతున్నాను" అంది.

ఇదిగో ఇప్పుడు మళ్లీ ఇలా...

"వచ్చేవేం-?.... అన్నా.

"ఈ సెల్‌ఫోన్స్ తుఫాను నా ప్రాణం మీదకొచ్చింది- తనకి మాట్లాడ్డానికి టైమ్ లేదుగానీ ఈ మూడు నెలలూ ఈ షార్ట్ మెసేజ్‌లతో చంపేడు-" అని చిరాకుతో నవ్వింది- మంచులోంచి లేత ఎండ మెరిసినట్టు.

"ఒకటి చెప్పనా..." తనే అడిగింది.

తనకి చెప్పాలని ఉంది చాలా... నేను సరే అనేలోగానే...

ఒకనాటి మధ్యాహ్నం బాగా నిద్రపోయాను, సాయంత్రం అయిదు దాటింది. నా పగటినిద్ర తెలుసుగా- నా ఎస్ఎమ్ఎస్‌లకి కూడా మంచి ధ్వని సెట్ చేసాగా. ఆ పిలుపుకి మెలకువ. తీసి చూసాను. తెలుగుభాష ఆంగ్ల లిపిలో.

"చిరుగాలి తరగా! భానుడు వెళ్లలేకపోతున్నాడు. నిద్రతో బరువెక్కిన నీ రెప్పలు ఒక్కసారి విప్పిచూడు. నీ వీడ్కోలు కోసం ఆగాడు. లోకానికి కాలం ఆగిపోయింది" అని ఉంది.

ప్రేమించే మనిషికి ప్రతి చిన్న విషయమూ గుర్తు ఉండొద్దూ-?! అసలు మర్చిపోవడమనేది ఉంటుందా? అదే నేనయితే ఆరు గంటలకి రైలు వస్తుందంటే సాయంత్రం అయిదు గంటల నుంచీ అక్కడే ఉంటానుకదా! తనకీ ఆ ఉద్వేగం ఉండొద్దూ? ఇలా మొదట్లోనే తెలిసింది తనేమిటో! ఇక ఆ తర్వాత ప్రతిసారీ ఇంతే. ఉద్యోగం, స్నేహితులు, పార్టీలు అన్నీ అయ్యేకే నేను. నాకు అలా కాదు. నాకు మొదటి ప్రాధాన్యత తనే. నాకూ అవన్నీ ఉన్నాయి. అయినాసరే. నేనెలా తనని కోరుతున్నానో తనూ నన్ను అలా కోరుకోవద్దా?



అర్ధరాత్రి మోగుతుంది. మెలకువ వచ్చి చూస్తే ఏదో ఒక గజల్ లాంటి భావం.

ఈ రెప్పలు మూతపడవు. చనిపోయిన తర్వాత కూడా.

నీ కోసం ఎదురుచూస్తూ... అని- "ఇంకా చెప్పనా"...అంది. "చాలు" అన్నాను. నాకు ప్రమోద్ తెలును.

తనే అంది- ఇలా మూడు నెలలుగా. నేను జవాబివ్వలేదు. అసలు మాట్లాడనే లేదు. కానీ అవి వస్తూనే ఉన్నాయి. నేను ఇలా వచ్చేసేను. ఆగలేక" అని.

"సబ్ ఎ కన్నింగ్ ఫెలో" అన్నాను.

"కావచ్చు" అంది పరధ్యానంగా.

సమీరని తన ఆలోచనలకి వదిలేసాను.

***

నిన్న రాత్రిదాకా ప్రమోద్ నాకు చెప్తూనే ఉన్నాడు. పగలంతా పని చేసి రాత్రికి ఇంటికి చేరి అలసట తీర్చుకుని బాల్కనీలో కూచుంటాడు. ఒక అందమైన ఊయెల ఎప్పటిదో. దానిలో జారబడి చీకట్లోకి చూస్తూ నన్ను గుర్తు పడతాడు. ఎదలోంచి వినిపిస్తాడు.

"సమీరకి ప్రేమంటే తెలీదు" అని అతను అన్నప్పుడూ ప్రేమ మాటల్లోకి వస్తే తేలికయి పోతుంది. గుండెలోనే ఉండాలి. తనకి నా మీద అటువంటి ప్రేమ లేదు" అని నిట్టూర్చినప్పుడూ ఇతని ఫిర్యాదులు కూడా వినాలనిపించింది.

ఒకనాడు నెమ్మదిగా కదిపేను చల్లని గాలికి నేను కదులుతూ నా పూలను రాల్చుతూ.

చెప్పేడు. "సమీరను చూస్తుంటేనే చాలు. గోరింట పూల సువాసన అలుముకున్నట్టుంటుంది. ఆమెతో దూరం నుంచి అయిదు నిముసాలు ఫోన్‌లో మాట్లాడితే ఆరో నిముషం ఆ దూరాన్ని భరించ లేను. వచ్చి పడిపోవాలన్నంత ఉద్వేగంతో ఊగిపోతాను. అందుకే మాట్లాడడం ఆపేస్తాను.

"కానీ తనకి నన్ను చూస్తే అంత ఇష్టం ఉన్నట్టు అనిపించదు. ఉంటే నా మీద ఇన్ని నేరారోపణ లు వస్తాయా-?"

"ఏదో ఒక కంప్లైంట్ చెప్పు" అనడిగా.

ఒక చలికాలపు సాయంత్రం. తను నా కోసం వచ్చింది. నేను వేళకు వెళ్లలేకపోయాను. ఆ రాత్రి తనను ఒంటరిగా నిలబెట్టేనని, వేళకు రాలేకపోయేనని ఎప్పుడూ గుర్తు చేస్తూనే ఉంటుంది. అది మొదలు, నావి అన్నీ తప్పులే తనకి".

"మరి ఎందుకు వెళ్లలేదు-?" నాకూ సందేహమే.

"తేదీ పొరపాటుగా గుర్తు పెట్టుకున్నాను. తను వచ్చేది ఆ మర్నాడని అనుకున్నాను. ఇలా తరచూ అన్నీ మర్చిపోతుంటాను. అది నా లోపం. అలా అంటే వినదు. కానీ ఆ రోజు సాయం త్రం ఆరు గంటల నుంచి తొమ్మిది గంటలదాకా నా లోపల తెలీని ఆందోళన. 'ఎందుకో ఒకరోజు

ముందు వచ్చేస్తుందేమో తను' అనిపించింది. ఇంట్లో టెలిఫోన్ పలకడం లేదు. అందుకే నా ఆరో సెన్స్ మాట వింటూ స్టేషన్ కెళ్లాను. కానీ ఇలా చెప్తే తను నమ్మదు.

'ట్రాష్' అంటుంది. లేదా 'దొంగ' అంటుంది." ఆగేడు.

"తను నీకు స్పెషల్ కాదా! మరి! గుర్తు పెట్టుకోవద్దా?" నా ప్రశ్న.

"గుర్తులేనంత మాత్రాన తను నాకు ప్రత్యేకం కాకుండా పోతుందా? ఇది తనకు ఎలా అర్థమవుతుంది-?" అంటాడు.

పూర్వం సమీర మరోటి చెప్పింది.

ఆమె ప్రమోద్‌కి మొదటిసారిగా పంపిన గ్రీటింగ్‌కార్డ్.

నెలరోజుల ముందుగా వెతికి వెతికి కొని దాచిందట. పెద్ద పెద్ద చెట్ల వరుసల వెనుక నించి ఉదయించే చంద్రుడు. నువు నా చందమామవి అని రాసి ఇచ్చిందట. తర్వాత ఎప్పుడో చూస్తే ఆ కార్డ్ నీ పాత పేపర్లలో అంటే అమ్మకానికి వేసే పేపర్లలో పడి ఉందట. తీసి తన కూడా తెచ్చేసుకుందట. పెళ్లయిన తర్వాత కూడా నువు ఆ కార్డు గురించి వెతుక్కుంటావేమోనని చూసిందట. ఇప్పటికీ నీకు ఆ విషయమే గుర్తులేదట. మరి దీని సంగతేమిటి-? అనడిగాను.

"అసలు నాకు ఈ పుట్టినరోజులకి పంపే గ్రీటింగ్ కార్డుల మీదే నమ్మకం లేదు" అనేస్తున్నాడు.

"అరె! తను పంపిన కార్డ్ కదా!" అన్నాను.

"తను కార్డ్ కాదు కదా! నాకు తనే ఉందిగా. ఇక కార్డ్ ఎందుకు-" అంటున్నాడు.

"అవును. అందుకే- నీలో ఆ సున్నితమైన ప్రేమ లేదనే ఆమె అభియోగం".

"నేనూ అదే అంటున్నాను- ఆమెకు అసలు ప్రేమ అంటే ఏమిటో తెలీదని" ఏమిటో మొండితనం-!!

"ప్రమోద్! నువు చెప్పు ప్రేమంటే..."

"చెప్తా విను. ఇంట్లో ఒంటరిగా ఉంటానా! బయట నుంచి కాలింగ్‌బెల్ మోగితే ఎంత మందిలోంచయినా సమీర పిలుపు తెలిసిపోతుంది. చాలాసార్లు ఇలా జరుగుతున్నప్పుడు నాకే ఆశ్చర్యంగా ఉండేది.

నిద్రపోతుంటానా? ఆమె ఎంత నిశ్శబ్దంగా వచ్చి పక్కన కూర్చున్నా నాకు మెలకువ వచ్చేస్తుంది. ఆమె ఇంట్లో ఎక్కడ తిరుగుతున్నా సరే ఆ గాలి నాకు తగుల్తూ ఉంటుంది. ఆమె సన్నిధి నాకు తెలుస్తూనే ఉంటుంది."

'సబ్ ఎ సెన్సిబుల్ ఫెలో' అన్నాను.

ఇది సమీర గ్రహించలేదు. కానీ ఆమె తనకు కలిగే ఆశాభంగానికీ ఆశాభంగానికీ మధ్య ఏదో ఒక మలయ సమీరం వీచడాన్ని అనుభవిస్తూనే ఉండి ఉండాలి. లేకపోతే మళ్లీ ఎందుకొస్తుంది తిరిగి- అనుకున్నాను నేను, వీళ్లిద్దరూ కలిసి పాపలా పెంచుకున్న నేను.

***

సమీర మెట్లు మించి లేచింది. తలుపు తాళం తీసి లోపలికి అడుగుపెట్టింది.

ఆమె ఏ రోజయినా రావచ్చు అన్నట్టుగా లోపల టీపాయ్ మీద వాజ్‌లో తాజా పూలగుత్తి, దానికింద తెల్లని కాయితం మడత.

వద్దు అనుకుంటూనే తీసి విప్పి చూసింది.

'దొంగవేషం' అని ఉక్రోషం రాబోయింది.

'ఇది మోసపుచ్చడం కాదేమో! సరదాగా ఏడిపించే అలవాటు' అని లోపలనుంచి ఎవరో అంటున్నారు.

డైనింగ్ టేబుల్ ఖాళీగా ఉంది.

ఫ్రిజ్ తెరిచింది. రెండు గిన్నెల్లో పాలు, పెరుగు మాత్రం ఉన్నాయి.

ఫ్రీజర్‌లో గడ్డ కట్టిన పాల పేకెట్.

వంటింట్లోకి వెళ్లి చూస్తే ఫిల్టర్‌లో డికాషన్ తీసి ఉంది.

దానికింద ఒక మడిచిన కాయితం.

ఇదీ 'బ్లాంకే అయి ఉంటుంది' అనుకుంటూ విప్పింది.

ఇలా ఉంది అందులో

చల్లగాలికి,

నీ కోసం రోజూ కాఫీ డికాషన్ తీస్తున్నాను.

చూసి చూసి పారబోస్తున్నా.

ఇది ఫ్రెష్ కషాయమే. వేడి వేడి కాఫీ తాగు మరి!!

ఇదీ ప్రమోద్ అంటే. ఊహించని చోట కనిపిస్తాడు.

కాఫీ కలుపుకుని తాగుతూ బాల్కనీలోకి వచ్చింది. కుండీల్లో మొక్కలు నవనవంగానే ఉన్నాయి. వాటిల్లోంచి ఆమెనే గమనించే నేను! నన్ను ప్రేమగా తాకింది. బాల్కనీలోంచి చూసింది- ఎదురుగా ఎరుపు తురాయిచెట్టు చిగురిస్తూ కనిపించింది.

మళ్లీ లోపలకి వచ్చి వంటకు సన్నద్ధమయ్యేసరికి వండడానికి ఏమీ లేవు 'వండ్రఫుల్' అనుకుంది. మంచినీళ్లు కూడా లేవు. మోటార్ వేసి నీళ్లు పడదామని చూస్తూ నీళ్లు వడకట్టే గుడ్డకోసం చూస్తే ఓ మూల కనిపించింది.

తీసి బిందె మీద వెయ్యబోతే అది తెల్ల లాల్చీ. ప్రమోద్‌ది. ఒక పుట్టిన రోజుకని తను ఎంబ్రాయిడరీ చేసి బహూకరించిన లాల్చీ. దాంతో నీళ్లు పడుతున్నాడన్నమాట.

'మోస్ట్ వండ్రఫుల్' ప్రమోద్ అలాగే ఉన్నాడన్నమాట. బయటకు వెళ్లి కావాల్సిన సామాన్లు తెచ్చి వంట చేసింది.

లంచ్ బ్రేక్‌లో తను రాడు. అన్నం తిని పడుకుంది.

రాత్రి ప్రయాణం. నిద్రలేమి. నీడపట్టులో తనకు అలవాటయిన చోటులో హాయిగా నిద్రపోయింది.

ఎప్పటికో మెలకువ. కళ్లు విప్పాలని లేకపోయినా బలవంతంగా తెరిచి చూస్తే ఎదురుగా పది నిముషాలు ఫాస్ట్‌గా తిరిగే గడియారం కనిపించింది, అయిదూ ఏభయి చూపిస్తూ.

అరె! ఇంతసేపు పడుకున్నానా? అని పక్కకి చూసేసరికి ఎదురుగా ప్రమోద్ కూచుని ఉన్నాడు కుర్చీలో- ఆమెనే చూస్తూ.



ఏమిటో ఈ మనిషి కళ్లలో ఇంత బెంగ. చేతల్లో ఇంత నిర్లక్ష్యం. అనుకోగానే మళ్లీ ఆమెను నిరాశ కమ్ము కుంది. మళ్లీ ఎందుకొచ్చేనా? అనుకునేలోగా ప్రమోద్ ఆమె రెండు చేతులూ తీసుకుని ఆ అరచేతుల్ని తన కళ్లమీద పెట్టుకున్నాడు.

ఆమె చూపులు ఇరుక్కున్నాయి. విడిపించుకోబోయింది. కానీ ప్రమోద్ విప్పనివ్వలేదు. అతని చూపుల్లో వేదనలాంటిదేదో.

'ఎందుకు వదిలి వెళ్లిపోయావ్? నేనెలా వదిలి ఉండగలను-' లాంటి మాటల, భావాల ఛాయలేవో ఆ చూపులలోంచి ఆమెకు అందబోయాయి.

ఆమె కళ్లముందు మొదటగా తాను కుట్టి ప్రెజెంట్ చేసిన తెల్ల లాల్చీ పాతగుడ్డగా వాడడం మెదిలింది. వెంటనే అతని చూపులు విడిపించేసుకోగలిగింది. ఏమిటో ఈ మనిషి కళ్లలో ఇంత బెంగ. చేతల్లో ఇంత నిర్లక్ష్యం. అనుకోగానే మళ్లీ ఆమెను నిరాశ కమ్ముకుంది. మళ్లీ ఎందుకొచ్చేనా? అనుకునేలోగా ప్రమోద్ ఆమె రెండు చేతులూ తీసుకుని ఆ అరచేతుల్ని తన కళ్లమీద పెట్టుకున్నాడు.

ఆమె అరచేతులు తడుస్తున్నాయి.

పసుపుపచ్చ కనకాంబరాలతో విరగబూసిన 'నేను' బాల్కనీలోంచి ఆ దృశ్యాన్ని చూసేను. కిటికీలోంచి సంజవెన్నెల ఆ గదిలోకి చేరి, ఉన్న చీకటిని తరుముతోంది.

ఆ మసక వెలుగులో ఒకరికొకరు అర్థం కాకుండా, అయినా ఒకరినొకరు వదలలేక సంఘర్షిస్తున్న వాళ్లిద్దరూ కనిపిస్తున్నారు.

***

సమీరకి ప్రమోద్ ప్రేమ ఎప్పటికేనా తెలుస్తుందా?

పోనీ ప్రమోద్‌కి-?

గొడవంతా వాళ్ల భావ ప్రకటనల్లో ఉందని వాళ్లకేమిటి ఎంతో మందికి తెలీదం లేదు. కదా మరి. ఇన్ని వేల రంగుల ఈ ప్రపంచంలో ఈ జీవితం అందుకే ఇంత మిస్టీరియస్. లేకపోతే యానిమేషన్ ఫిల్మ్‌లా ఇంకా ఎంత రొటీన్!